విశాలాంధ్ర
అనకాపల్లి
బుధవారం 19, మార్చి, 2025

విద్యుత్ వైర్లు తగిలి ట్రాక్టర్ పై ఉన్న గడ్డి దగ్ధం

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని అరట్లకోట గ్రామంలో విద్యుత్ వైర్లు ఒక దానికి ఒకటి తగిలి వచ్చిన మంటలకు ట్రాక్టర్ పై ఉన్న గడ్డి దగ్ధం అయ్యింది. గ్రామానికి చెందిన చిట్టిపాళ్ళ రమణ తన పొలంలో ఉన్న వరిగడ్డిని ట్రాక్టర్ పై తీసుకొని ఇంటికి తెస్తుండగా పంచాయితీ కార్యాలయ సమీపంలో ట్రాక్టర్ పై ఉన్న గడ్డికి విద్యుత్ వైర్లు ఒకదానికి ఒకటి తగిలి మంటలు ఎగసి గడ్డి కి అంటుకున్నాయి. దీంతో డ్రైవర్ ట్రాక్టర్ ఇంజన్ ను వేరు చేశాడు. ట్రక్కులో ఉన్న గడ్డి దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెవిన్యూ అధికారులు పరిశీలించి రూ. 18 వేలు నష్టం జరిగినట్లు అంచనా వేశారు.

గ్రామాల్లో క్యాన్సర్ పరీక్షలు

విశాలాంధ్ర-నాతవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలని, అనకాపల్లి డిఎం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు గ్రామాలలో క్యాన్సర్ పరీక్షలు మరియు బిపి, షుగర్, రక్త పరీక్షలు గత సంవత్సరం నవంబర్ మాసం నుండి నిర్వహిస్తున్నారు. నాతవరం మండలంలో నాతవరం పిహెచ్సి పరిధిలో సుమారు 65 శాతం సర్వే పూర్తయినట్లు, గునుపూడి పిహెచ్సి పరిధిలో 60 శాతం సర్వే పూర్తయినట్లు సమాచారం. దీనిపై నాతవరం మండలం కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె .మౌనిక ను వివరాలు అడగగా మనిషి నుండి మనిషికి సోకకుండా ఉండే వ్యాధులు బిపి ,షుగర్, మరియు క్యాన్సర్ అని ముఖ్యంగా గ్రామాలలో ఆడవారిలో రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయం ముఖ ద్వార క్యాన్సర్ లు పెరుగుతున్నాయని, దీనిపై ప్రజల్లో అవగాహన లేక వ్యాధులతో బాధపడుతున్నారని, దీనితో ప్రభుత్వం సర్వే నిర్వహించమనగా, ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి సంబంధిత వ్యాధి ఆనవాళ్లు ఉన్నచో ఆసుపత్రిలో చికిత్స పొందాలని సూచించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి బిపి, షుగర్, హిమో గ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, తగిన ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించడం జరుగుతుంది. మండలం కేంద్రంలో 50 శాతం సర్వే పూర్తయిందని ఆమె తెలిపారు.

జీడి రైతులను ఆదుకోవాలి ...

విశాలాంధ్ర-కె కోటపాడు: ప్రజా చైతన్య యాత్ర లలో పలు సమస్యలను గుర్తించి ఆయా గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వానికి విజ్ఞాపనలు అందిస్తున్నామని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గండి నాయన బాబు తెలిపారు. మంగళవారం ఈ మండలం సింగం దొరపాలెం, దా శివలంక, కింతాడ , ఆర్లి , కే సంతపాలెం గొంపవానిపాలెం. గ్రామాల్లో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరకప్రాంతాల్లో పండిస్తున్న జీడి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. జీడి పిక్కలకు కేజీకి 200 రూపాయలు రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, జీడిపంట విస్తరణ అభివృద్ధికి గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరించాలని, జీడి పరిశోధన కేంద్రాలు ప్రాంతాలవారీగా ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే నాణ్యమైన జీడి మొక్కలు రైతులకు సరఫరా చేయాలని , ఉపాధి పథకం ద్వారా ఎకరం జీడి తోట అభివృద్ధికి ?90,000 రైతులకు ఇవ్వాలని, జీడి సాగు ప్రాంతంలో జీడి పండ్ల ప్రాసె సింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలి . జీడిపప్పులు ఆరబెట్టుకునేందుకు రైతులకు ఉచితంగా టార్పన్లు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయా గ్రామ సచివాలయాల కార్యదర్శులకు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వనము సూర్యనారాయణ , యర్రదేవుడు , సిఐటియు మండల కార్యదర్శి ఈర్లే నాయుడు బాబు , జీడి రైతులు నిమ్మదిశెట్టి దేవుడు బాబు, అప్పారావు, కే రాము. కే సీతారాం. బి.మిడ్డేశ్వర సీత పాల్గొన్నారు.

బుచ్చయ్యపేటలో తాగునీటి బోరుకు విశాఖ డైరీ డైరెక్టర్ సత్యనారాయణ శంకుస్థాపన

విశాలాంధ్ర- బుచ్చయ్య పేట: బుచ్చయ్య పేట గ్రామ పంచాయతీ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే రాజు ఆదేశాలతో గ్రామ సర్పంచ్ లక్ష్మి,స్థానిక ఎంపీటీసీ వెంకటరమణ, సీనియర్ నాయకులు దొంకిన అప్పలనాయుడు అభ్యర్థన మేరకు మండల పరిషత్ నిధులనుండి 6 బోర్లు ,ఎంపీపీ దాక్కురవు నాగేశ్వరావు దేవి, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ 6 బోర్లు మజూ చేయడం జరిగింది మంగళవారం మేడిశెట్టి కల్లాలు వద్ద కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. కార్యక్రమం లో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు %a% మాజీ జెడ్పిటిసి గోవాడ కోటేశ్వరరావు, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు దేవర , మండల బిజెపి అధ్యక్షులు సీత నాగరాజు, కోయిల పల్లి ఎంపీటీసీ సీత సన్యాసినాయుడు, స్థానిక మాజీ ఎంపీటీసీ పాతాళ శ్రీను, పూడి రామారావు, గంధం చిరంజీవి, దొంకిన చిరంజీవి, శనివాడ శ్రీను, తాటికొండ కాంతారావు, పాల సంఘం అధ్యక్షులు సుంకర బాబ్జి, మరియు గ్రామ ఓటమి నాయకులు ఈ కార్యక్రమంలో హాజరవడం జరిగింది, తెపి అగ్రహారం టిడిపి సీనియర్ నాయకులు అడ్డూరి శ్రీను, బతంపూడి పాల సెక్రెటరీ శ్రీను, మరియు మండల ఓటమి నాయకులు హాజరయ్యారు.

ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఉపాధి కూలీలకు తక్షణమే బిల్లులు చెల్లించాలంటూ మంగళవారం మాడుగుల మండలం వల్లపురం ఘాటి రోడ్డు కాలువ పనిలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరటా నరసింహమూర్తి మాట్లాడుతూ నెలల తరబడి పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే ఏమి తిని బతుకుతారని ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించడంతో పాటు సమ్మర్ అలవెన్స్, షెల్టర్లు ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మికులు వలసలు లేక ఉపాధి పనులు లేక ప్రతి రోజు వేలాది మంది ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వందలాది మంది సుదీర ప్రాంతాలకు నెలలు తరబడి వలసలు పోతున్నారని తెలిపారు. తక్షణమే కూలీల సమస్యలు పరిష్కరించాలన్నారు. అలాగే పని ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకర దేవి, కోటిని లక్ష్మి, కోటిని సత్యవతి, గొల్లపల్లి కోటమ్మ, కోమలి సూరిబాబు, అదిక సంఖ్యలో కూలీలు పాల్గొన్నారు.

చెరుకు పంటకు సరైన ధర రాక
తన పంటకు తానే నిప్పుపెట్టుకున్న రైతన్న

విశాలాంధ్ర-దేవరాపల్లి: దేవరాపల్లి మండలం కొత్తపెంట గ్రామంలో రొంగలి వెంకటరావు అనే రైతు మంగళవారం తన చెరుకు తోటకు నిప్పు అంటించుకున్నారు చెరుకుపంటకు మద్దతు ధర లేకపోవడంతో పాటు గోవాడ షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ సరిగా లేకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది తన పొలంలో వున్న చెరుకు తోటకు తానే నిప్పు పెట్టుకున్నాడు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ గానుగాట తరచు ఆగిపోవడంతో ఆవేదన వ్యక్తం చేశాడు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరాడు.

సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించిన జేసీ

పంట నష్టంపై వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశం

మండలంలో కొత్తపెంట గ్రామానికి చెందిన రొంగల వెంకటరావుకు గల 80 సెంట్లలో చెరుకుతోట నిప్పుపెట్టుకున్న సంఘటనపై జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ వెంటనే స్పందించి విచారణకు ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవిని సంఘటన స్థలానికి వెళ్లి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంటనే రెవెన్యూ, చక్కెర కర్మాగార అధికారులతో కలిసి సంఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించి రైతుతో మాట్లాడారు. ఫ్యాక్టరీ చెరకు తోటలకు కూలీలు ఎక్కువరేటు డిమాండు చేసినందుకే కోపం, నిస్పృహ లో పంటకు నిప్పుపెట్టినట్టు రైతు తెలియజేసారు. జాయింటు కలెక్టరు రైతుకు జరిగిన పంట నష్టంపై నివేదిక అందజేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పంటను వెంటనే ఫ్యాక్టరీకి తరలించుటకు చర్యలు తీసుకోవాలని గోవాడ చక్కెర కర్మాగారం మేనేజింగు డైరెక్టరుకు ఆదేశించారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.. ఫ్యాక్టరీ పరిధిలో గల చెరకు మొత్తం తీసుకోవడం జరుగుతుందని, 2600 ఎకరాలలో గల చెరకు క్రషింగు సుమారు రెండువారాలలో పూర్తిచేయడంతుందని తెలిపారు. చెరకు బకాయిలు చెల్లింపు కు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చక్కెర నిల్వలు విక్రయించి బకాయిలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు.

తక్షణం స్పందించాలి

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎం.పి.ఎమ్మెల్యేలు ఈప్రాంతంలో చెరకు పంటతో పచ్చగా పొలాలన్నీ సస్యశ్యామలంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు కోరాయి. అటువంటి పరిస్థితులు రాక ముందే ప్రభుత్వ షుగర్ ఫ్యాక్టరిని ఆదుకోవాలని బకాయిలు చెల్లించి, చెరుకు టన్నుకు తగిన గిట్టుబాటు ధర ఇవ్వాలని వారు కోరారు.

363.8 కిలోల అక్రమంగా తరలిస్తున్న గంజాయి ని సబ్బవరం పోలీసులు పట్టివేత

- ఏడుగురు నిందితుల అరెస్టు
- ఐదు సెల్ ఫోన్లు, 50 వేలు నగదు, రెండు కార్లు స్వాధీనం

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని ఆనందపురం -అనకాపల్లి 16నెంబర్ జాతీయ రహదారిలో మర్రిపాలెం టోల్ గేట్ వద్ద అక్రమంగా కారులో తరలిస్తున్న 363.8 కిలోల గంజాయి ని సబ్బవరం పోలీసులు పట్టుకున్నట్లు పరవాడ డి ఎస్ పి. వి. విష్ణు స్వరూప్ తెలిపారు. ఈ సందర్భంగా సబ్బవరం పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ఎస్ ఆర్ జిల్లా చింతపల్లి ఏవిబి బోర్డర్ నుండి పూణే ఫార్చునర్ కారులో 169ప్యాకెట్లలో 363.8 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. తమకు ముందస్తు సమాచారం మేరకు స్థానిక సి ఐ పిన్నింటి రమణ తమ సిబ్బందితో మర్రిపాలెం టోల్ గేట్ వద్ద దాడి చేసి గంజాయి పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే గంజాయి తరలిస్తున్న కారుతో పాటు పైలట్ కారులో వస్తున్న ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.అరెస్ట్ అయిన వారిలో ఆరుగురు అల్లూరి జిల్లా కు చెందినవారు కాగా ఒకరు ఒరిస్సా కు చెందిన వారు ఉన్నారు. ముగ్గురు పరారీ లో ఉన్నట్లు తెలిపారు.అరెస్ట్ అయిన వారిలో సమిరెడ్డి విజయ్(31),వంతల హరీష్ బాబు (30),మడభూషల అరుణ్ కుమార్ (38),సాగర్ శివాజీ గోఫనే (32),కొర్ర మహేష్ బాబు (32),ఎన్. రమణ (40),సరమండ అనిల్ కుమార్ (25)ఉన్నారు. రెండు కారులను సీజ్ చేసి, యాభై వేల నగదు, ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ గంజాయి విలువ సుమారు18. 19 లక్షలు, రెండు కార్ల విలువ 38 లక్షలు, ఐదు సెల్ ఫోన్లు 41 వేలు, 50వేలు నగదు మొత్తం 57 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరారైన నిందితుల కోసం గాలిస్తున్నట్లు మన్నారు. కార్యక్రమం లో ఎస్ ఐ, పి. సింహాచలం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తుతెలియని మహిళ దారుణ హత్య

బయ్యవరంలో వెలుగు చూసిన దారుణం

విశాలాంధ్ర-కశింకోట(బయ్యవరం): గుర్తుతెలియని మహిళను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేసి, ఆమె శరీర భాగాలను, నడుము క్రింద భాగం (రెండు కాళ్ళు) మరియు ఒక చెయ్యి వేరు చేసి, దుప్పట్లో చుట్టివేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ వకుల్ జిందాల్ జీబీఎస్ శరీర భాగాలు లభ్యమైన ప్రదేశాన్ని సందర్శించి , ఈ ఘటనను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, జిల్లా అధికారులతో సమీక్షించి, సూచనలు ఇచ్చారు. దీనిలో భాగంగా నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయడానికి ప్రత్యేక 8 దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. చట్టుపక్క జిల్లాలకు సమాచారం అందించడం జరిగిందని తెలిపారు. సీసీటీవీ ఫుటేజీలు, స్థానికుల సమాచారాన్ని విశ్లేషించి, నిందితులను గుర్తించే చర్యలు చేపట్టామన్నారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం, ఈ ఘటనకు సంబంధించి ఏదైనా ఆధారాలు తెలిసినవారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని మరియు ఏ విధమైన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక కశింకోట ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు 94407 96088 లేదా డయల్ 100/112 అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ దారుణమైన సంఘటనపై జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. నిందితుల గుర్తింపు త్వరలోనే అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. మీ పరిసరాల్లో ఈ కేసుకు సంబంధించి ఏవిధమైన సమాచారం గాని, అదృశ్యమైన మహిళ యొక్క వివరాలు గాని తెలిసిన వారు తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం తెలియచేయాలి అన్నారు.మహిళ మృత దేహం వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరాలు ఉంటాయన్నారు. శరీర భాగాలపై ఉన్న గుర్తులు: కుడి తొడపై 1.5 అంగుళాల నల్ల మచ్చలి ,రెండు కొరియలు , తెలుపు ఛాయ కలిగిన మహిళ , కుడి చేతి మణికట్టుపై టాటూ,4 బంగారు రంగు గాజులులి ఉన్నాయన్నారు.అనంతరం ఇంచార్జ్ ఎస్పీ ఎస్టేటర్ అనుపల్లి మార్చురీ ని సందర్శించి మహిళ శరీర భాగాలను పరిశీలించి, వైద్యులతో సమీక్ష జరిపారు. జిల్లా ఇన్చార్జి మరియు విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గారితో పాటు అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, ఇన్స్పెక్టర్లు స్వామి నాయుడు, విజయ్ కుమార్, అశోక్ కుమార్, వెంకట నారాయణ, కోటేశ్వరరావు, పైడపునాయుడు, అప్పలరాజు మరియు అప్పలనాయుడు తదితర అధికారులు వెంట ఉన్నారు.

సర్దార్ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లకు నివాళులు

విశాలాంధ్ర-అనకాపల్లి: బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కోసం విరోచిత పోరాటాలు నిర్వహించి దేశ యువతకి ఆదర్శంగా నిలిచిన సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల మార్చి 23న వర్ధంతి సందర్భంగా మంగళవారం ఏఐఎస్ఎఫ్ - ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు - విద్యార్థి యువతపై ప్రభావం అనే అంశం పైన ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్ అధ్యక్షతన రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి రూరల్ ఎస్సై నాగేశ్వరరావు పాల్గొని ముందుగా భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌ల చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అనకాపల్లి రూరల్ ఎస్సై నాగేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు వ్యసనాలను మాని వారి జీవితంలో లక్ష్యం పెట్టుకొని దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి జీవితంలో విజయం సాధించాలని అన్నారు. ఆదర్శంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు బ్రిటిష్ వారి పరిపాలన దేశంలో ప్రజలు అనుభవిస్తున్న బానిసత్వం నుంచి విముక్తి చేయాలని ఎన్నో ఉద్యమాలు నిర్వహించి ప్రాణ త్యాగాలకు కూడా వెనకాడ లేదు ఇటువంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు సక్రమమైన మార్గంలో ముందుకు పోతూ ఎటువంటి అవాంఛ సంఘటనలు ఎదురైనప్పుడు వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని మరియు మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఎవరి తల్లిదండ్రులకైనా అలవాటు ఉంటే వాళ్లని మానిపించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వియ్యపు రాజు మాట్లాడుతూ. భారత దేశ ముద్దు బిడ్డలు వీర కిశోరాలు యువతకు స్ఫూర్తి ప్రదాత సర్దార్ భగత్ సింగ్ దేవుల వారి జీవిత చరిత్రను ఇప్పుడున్న విద్యార్థులు తెలుసుకోవలసిన బాధ్యత అవసరం ఉన్నాయని వారు దేనికోసం అయితే ప్రాణ త్యాగాలు చేశారో వాటిని పూర్తిగా విద్యార్థులు యువత పూర్తిగా మరిచి మాదకద్రవ్యాలకు అలవాటు పడిపోయి వారి జీవితం ఎటు పోతుందో చూసుకోలేని పరిస్థితిలో నేటి యువత ఉన్నారు కాబట్టి ఇప్పటికైనా విద్యార్థి యువత ఆలోచనలు మార్చుకొని దేశ అభివృద్ధికి మరియు వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడేలా ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జగదీష్,సింహాద్రి కళాశాల లెక్చరర్ గోవిందరావు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

మీటర్ రీడర్లకు ఉద్యగ భద్రత కల్పించాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర-అనకాపల్లి: ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ సంస్థ లో పని చేస్తున్న మీటర్ రీడర్స్ కీ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎస్పో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని మీటర్ రీడర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో అనకాపల్లి ఈపీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ. సంస్థ అభివృద్ధి కీ కష్టపడిన మీటర్ రీడర్స్ తప్పకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. స్పాట్ బిల్లర్స్ అందుబాటులోనికి రావడం వల్ల రీడర్స్ కీ ప్రత్యామ్నాయ ఉపాధి సంస్థ లో వారి అర్హతలు బట్టి ఇవ్వాలని దొరబాబు డిమాండ్ చేశారు.2019 నుండి ఇప్పటి వరకు మీటర్ రీడర్స్ ఒక్క పైసా కూడా జీతం పెంచకపోవడం చాలా దారుణమని విమర్శించారు. యూనియన్ ఉపాధ్యక్షులు, కార్యదర్శి పి తులసిరావు, బి శ్రీనివాసరావు మాట్లాడుతూ. మూడు డిస్కామ్స్ సీఎండీలు ఎస్కో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చిన కింద స్థాయి అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు.తమకు ఉద్యోగ భద్రత కల్పించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కోరిబిల్లి శంకరరావు, శ్యామలరావు, పి వి రమణ, కె లోవరాజు, సత్యనారాయణ, వరహా సంతోష్, శివ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు గొలుగొండ మండలం సర్వసభ్య సమావేశం : ఎంపీడీవో మేరీ రోజ్

విశాలాంధ్ర-గొలుగొండ : నేడు గొలుగొండ మండలం సర్వసభ్య సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల అధ్యక్షురాలు గజ్జలపు మణి కుమారి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి మేరీ రోజ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభం. ఈ సమావేశానికి మండలంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి తప్పనిసరిగా పాల్గొనాలని ఆమె తెలిపారు అలాగే మండల స్థాయి అధికారులందరూ తమ నివేదికలతో హాజరుకావాలని ఆమె తెలియజేశారు.

రేషన్ కార్డ్ సభ్యులందరికీ ఈకేవైసీ తప్పనిసరి

తాసిల్దార్ పి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గొలుగొండ : రేషన్ కార్డులో ఐదు సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని గొలుగొండ తాసిల్దార్ పి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఈనెల 25వ తేదీలోగా ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. గ్రామాల్లో హాఫ్ ఆ రేషన్ షాప్ లో డీలర్ల వద్ద ఈకేవైసీ చేయించుకోవాలని సభ్యుల జాబితాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరు ఆయా రేషన్ షాపుల డీలర్ వద్దకెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కేవైసీ పూర్తికాని సభ్యులకు రేషన్ షాప్ ద్వారా అందే సరుకులను పొందే అవకాశం ఉండదని, కాబట్టి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి వైనులు, సివిల్ సప్లై డిటి చందన రేఖ పాల్గొన్నారు.

ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సమస్యలపై నిరసన

విశాలాంధ్ర-సబ్బవరం: ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అసకపల్లి ఆటో స్టాండ్ దరి ఉన్న రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజ్ కాలవ దగ్గర మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ఉప్పాడ సత్యవతి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిపిఎం పార్టీ సబ్బవరం ప్రజా చైతన్య యాత్ర భాగంగా అసకపల్లి ఆటో స్టాండ్ రోడ్డు ప్రక్కన పెద్ద కాలువ జన జీవనానికి ఇబ్బందులు కలుగుతున్నాయని డిమాండ్ చేశారు. అలాగే బైక్లు స్లిప్ అయ్యి పడిపోతున్నాయి. జనాలు నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు దీనిని వెంటనే మేజర్ పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని, వెంటనే ఆ గుంట పూడ్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరణం శ్రీను, బలిరెడ్డి చిన్న అప్పారావు, కర్రి శ్రీను, నాయుడు, అంగటి అప్పలనాయుడు, చల్ల అప్పారావు, దుర్గారావు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ముద్దాయి అరెస్టు



విశాలాంధ్ర-చోడవరం: గంజాయి కేసులో అరెస్ట్ నుండి పోలీసులు కళ్లు కప్పి తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిని మంగళవారం చోడవరం ఆర్టీ సి కాంప్లెక్స్ వద్ద పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం 2019 లో అప్పటి ఎస్సై రామకృష్ణ క్రైమ్ నెంబర్ 173/2019 లో ఎక్యూజ్ ముద్దాయి అని తెలిపారు. పోలీసుల కళ్ళు కప్పి తిరుగుతున్న ముద్దాయిని ఎట్టకేలకు వల పన్ని పట్టుకున్నట్లు స్థానిక పోలీసులు తెలియజేశారు.

మాడుగుల జామియా మసీదు కమిటీ అధ్యక్షులుగా మస్తాన్



విశాలాంధ్ర-వి.మాడుగుల: మాడుగుల జామియా మసీదు కమిటీ అధ్యక్షులుగా మస్తాన్ నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖ జిల్లా వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో జిల్లా అధికారి అహ్మద్ చేతుల మీదుగా ధృవీకరణ పత్రం అందజేశారు. రాష్ట్ర వోక్ఫ్ బోర్డ్ కార్యాలయం నుండి ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి సహకారంతో మాడుగుల జామియా మసీదు అభివృద్ధితో పాటు స్థానిక ముస్లిం సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

విద్యార్థుల పరిశోధనాత్మక నైపుణ్యాలను, ఆచరణాత్మక అనుభవాన్ని పెంపొందించుకోవాలి

విశాఖపట్నం పోలీస్ కమిషనరేట్ లీగల్ అడ్వైసర్ రామకృష్ణరావు

విశాలాంధ్ర-సబ్బవరం : విద్యార్థుల పరిశోధనాత్మక నైపుణ్యాలను మెరుగుపరచడం బాటు ఆచరణాత్మక అనుభవాన్ని పెంపొందించుకోవాలని విశాఖపట్నం పోలీస్ కమిషనరేట్ లీగల్ అడ్వైసర్ రామకృష్ణ రావు అన్నారు. మండలంలోని స్థానిక గోటివాడ దారి ఉన్న స్థానిక దామోదరం సంజీవయ్య నేషనల్ యూనివర్శిటీలో క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ (సీఎస్ఐ) ఆరవ జాతీయ స్థాయి పోటీల మంగళవారం ప్రారంభమయ్యాయి. డీఎస్ఎల్‌యూ లీగల్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రత్యేకమైన పోటీ దేశములోనే మొదటి సరిగా ఈ పోటీలు 2019 ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖపట్నం పోలీస్ కమిషనరేట్ లీగల్ అడ్వైసర్ రామకృష్ణరావు విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణ దశలో నేరం జరిగిన ప్రదేశము మరియు అక్కడ ఆధారాలు సేకరించడము ఏంటో ప్రాధాన్యత కలిగి ఉందని, ప్రతి చిన్న ఆధారము కూడా ఏంటో విలువైననదని ఈవిషయమయూ పోలీస్ ఆఫీసర్స్ అవసరమైన శిక్షణ ఏంటో అవసరమని అన్నారు. మారుతోన్న పరిస్థితులకు అనుకునం గా రకరకాలైన నేరాలు వెలుగు లోనికి వస్తున్నాయని, తదనుగుణం గా తగిన సాంకేతిక అంశాలమీద పోలీస్ ఆఫీసర్స్ కాకుండా, న్యాయ విద్యార్థులు అలవరచు కోవాలని సూచించారు. దామోదరం సంజీవయ్య నేషనల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ డి.సూర్య ప్రకాశరావు స్వాగతోపన్యాసం చేస్తూ నేర పరిశోధనలోని చిక్కుముడులపై మాట్లాడుతూ ప్రతి న్యాయవాది కేసు వాదనకు తీసుకునే సమయంలో ఒక పోలీస్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తూ ఆధారాలను సేకరించవలసి ఉండుందని అంటూ విద్యార్థులకు అవసరమైన ఆచరణాత్మక అనుభవాన్ని పెంపొందించుకునే ఎలాంటి పోటీలు అనేకం నిర్వహించిందులు యూనివర్సిటీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని అన్నారు.పరవాడ డిప్యూటీ సూపెరిండేంట్ అఫ్ పోలీస్ విష్ణు స్వరూప్ మాట్లాడుతూ దర్యాప్తు అధికారులుగా వారు ఎదుర్కొంటున్న సవాళ్లను పంచుకున్నారు. ఒక కేసులో న్యాయం జరగాలంటే ఆ కేసులో వాస్తవాలు మరియు సాక్ష్యాలను కనుగొనడం అనేది చాల కీలకమని అంటూ, సరైన సాక్ష్యం సేకరించలేకపోవడం అన్యాయానికి దారితీస్తుంది. కోర్టుకు సమర్పించాల్సిన వాస్తవాలను కనుగొనడానికి దర్యాప్తు విధానంలోని వివిధ దశలో ఆధారాల ప్రాముఖ్యతను అయస విపులంగా ఢిల్లీ ఆరుషి ప్రధాన్ కేసును ఉదహరిస్తూ విద్యార్థులకు వివరించారు. న్యాయవాద వృత్తిలో ప్రవేశించబోయే విద్యార్థుల నిశిత పరిశీలనా పెంపొందించుకునేందుకు క్రైమ్ సీన్ ఇన్విస్టిగేరిన్ వంటి కార్యక్రమాల ఏంటో ఉపయోకపడతాయని నేరస్థులను గుర్తింపులో కచ్చితత్వాన్ని పరిశోధించడంలో క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ కీలక పాత్రపై అయన వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నందిని సీపీ ఫ్యాకల్టీ కన్వీనర్, అధ్యాపకులు డా సీహెచ్.లక్ష్మి, డా.రిఫాత్ ఖాన్, మరియు రిజిస్ట్రార్ డా. విశ్వ చందర్‌నాథ్ మాదాసు విద్యార్థి కన్వీనర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వెస్ట్ బెంగాల్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ మారథాన్

విశాలాంధ్ర-యలమంచిలి: సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సైకిల్ మారథాన్ ని వెస్ట్ బెంగాల్ నుండి కన్యా కుమారి వరకు 30 సిఐఎస్ఎఫ్ జవానులతో సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, ఉమెన్ ట్రాపింగ్, డ్రగ్స్ నిరోధకము జాతీయ భావంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నారు. మంగళవారం సైకిల్ ర్యాలీ నేడు అనకాపల్లి జిల్లా యలమంచిలి పట్టణానికి చేరుకోవడంతో వారికి మాజీ సైనికులు, విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీనియర్ కమాండెంట్ సతీష్ కుమార్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ ఈ సైకిల్ మారథాన్ ని మార్చి 7వ తేదీన యూనియన్ హెూమ్ మినిస్టర్ అమీషా చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ సైకిల్ మారథాన్ ని నిర్వచనం చేయడానికి కారణం జాతీయభావంపై అవగాహన నిర్వహిస్తూ వెస్ట్ బెంగాల్ నుండి కన్యాకుమారి, గుజరాత్ నుండి కన్యాకుమారి వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. కోస్టల్ ఏరియా మొత్తం కవర్ చేస్తూ మార్చి 31వ తేదీ ఈ కార్యక్రమం ముగిస్తుందని మొత్తం 6523 కిలోమీటర్లు, 9 జిల్లాలో, 2 యూనియన్ టెర్రటరీస్ కవర్ చేస్తూ రోజుకి 125 కిలోమీటర్లు ఈ సైకిల్ మారథాన్ ని పాల్గొంటున్నారని అన్నారు. కోస్టల్ ఏరియాలో మాదకద్రవ్యాలు, ఆర్మ్స్ స్మగ్లింగ్ వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపై కమాండెంట్ వికాష్ కుమార్ సాహు, అసిస్టెంట్ కమాండెంట్ అమిత్ కుమార్, ఇన్స్పెక్టర్ కె కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, తాసిల్దార్ వరాలరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపు గుప్తా, జనసేన పట్టణ అధ్యక్షులు శ్రీను, జనసేన పార్టీ వీర మహిళ కర్రీ ఝాన్సీ, బిజెపి నాయకుడు నక్కా శివశంకర్, మాజీ సైనికులు, వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వల్లంపూడి ఎస్.ఐ బొడ్డు దేవిని తక్షణమే విధులు నుండి తొలగించాలి

- సాక్షులను ప్రలోభ పెట్టేందుకు ఆమె చేస్తున్న ప్రయత్నాలకు ఉన్నతాధికారులు కళ్లెం వేయాలి

- దళిత కూలి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలి ఈశ్వరరావు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని గుడివాడ గ్రామంలో ఈనెల 11న జరిగిన శ్రీవేణుగోపాల స్వామి తీర్థ మహెూత్సవంలో అదే గ్రామానికి చెందిన దళిత యువకుడైన గుడివాడ మోహన్ ను అకారణంగా అమానుష దాడి చేసి,కులం పేరుతో దూషించిన వల్లంపూడి ఎస్సై బొడ్డు.దేవిని తక్షణమే ఉన్నతాధికారులు విధుల నుండి తొలగించాలని దళిత కూలి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ప్రముఖ న్యాయవాది గాలి ఈశ్వరరావు డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన వేపాడలో అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడ దళితులపై పెట్టిన కేసుకు సంబంధించి అగ్రవర్ణ నాయకులతో కలిసి ఆమె సాక్షులను బెదిరించి,కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఈనెల 11న గుడివాడలో ఎస్సై బొడ్డు దేవి తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ,తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ మహిళలతో అశ్లీల నృత్యాలు చేయించడమే కాకుండా అకారణంగా తొమ్మిది మంది వ్యక్తులపై కేసు నమోదు చేయడం అమానుష ఘటనని మండిపడ్డారు.అలాగే గుడివాడ మోహన్ ను ఆమె విచక్షణా రహితంగా కొట్టి కులం పేరుతో దూషించడం ఆమె విధి నిర్వహణలో ఎంత నిబద్ధతతో వ్యవహరించారో తెలుస్తోందని ధ్వజమెత్తారు.విధులను దుర్వినియోగం చేయడమే కాకుండా, అకారణంగా ఓ దళిత యువకుడి పై దాడి చేసి, కులం పేరుతో దూషించిన ఎస్సై బొడ్డు దేవిపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టి విధుల నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే ఈ కేసు నుండి ఆమె తప్పించుకునేందుకు అగ్రవర్ణాల నాయకులతో కలసి సాక్షులను బెదిరిస్తోందని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తులు పోలీస్ శాఖలో ఉండడం సిగ్గుచేటని అన్నారు. ఉన్నతాధికారులు ఎస్సై దేవిపై చర్యలు తీసుకోకపోతే దళితులంతా ఏకమై ఆందోళన చేయక తప్పదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల మాల మహానాడు అధ్యక్షుడు దేబా ర్కి కిరణ్ దళిత మహిళలు యువకులు పాల్గొన్నారు.

నాటుసారాపై కోదులగుమడ గ్రామంలో అవగాహనా సదస్సు

విశాలాంధ్ర-రాజాం/వంగర : మంగళవారం వంగర మండలం కోదులగుమడ గ్రామంలో రాజాం, ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్, నాటుసారా అమ్మకాలను నిరోదించే ఉద్దేశ్యంతో గ్రామంలోని ప్రజలను చైతన్యపరిచే విధంగా నాటుసారాపై విస్తృత అవగాహనా కార్యక్రమం నవోదయం 2.0 నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాటుసారా తాగటం వలన ఏర్పడే కష్టనష్టాలను, నాటుసారా అలవాటు వలన కలుగు అనారోగ్యాల గురించి సచిత్రంగా వివరించడం జరిగింది. నాటుసారా అమ్మకాలను నిర్వహిస్తూ పట్టుబడిన వారికి చట్ట ప్రకారం ఉన్న శిక్షలు గురించి వాటి తీవ్రత వివరించడం జరిగింది. గ్రామంలోగానీ చుట్టు పక్కల గ్రామాలకు చెందిన వారు ఎవరైనా గాని నాటుసారా అమ్మకాలు నిర్వహిస్తున్నట్లయితే ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరడమైనది. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు. అనంతరం సచివాలయం సిబ్బంది తో సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం గురించి వివరించడం జరిగింది. నవోదయ 2.0పై గోడ పత్రికలు అంటించి, కరపత్రాలను పంచి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. జి. మాన్యాలు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యాటకంతోనే.. అభివృద్ధి... ఉపాధి



విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : విజయనగరం.. ఈ పేరు వింటే ఆధ్యాత్మికం... సాంస్కృతిక చారిత్రక.. విద్యా... ఇలా ఎన్నెన్నో కూడలిగా అభివర్ణిస్తుంటారు. జిల్లాలో ఎన్నెన్నో అందాలున్నా...అవి అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో పర్యాటక శాఖ అధికారి కె. కుమారస్వామి నాలుగు కీలకమైన ప్రతిపాదనలతో ఉన్నతాధికారులకు నివేదిక తయారు చేశారు. అవన్నీ ఆచరణలోకి కనుక వస్తే.. ఇక తిరిగి చూడాల్సిన పనిలేదని... పర్యాటక అభివృద్ధితో ఉపాధి అవకాశాలు కూడా మెరుగు పడతాయి ఆయన చెబుతున్నారు. ఈ సందర్భంగా ' విశాలాంధ్ర ' ముఖాముఖిలో జిల్లాలో ప్రతిపాదన దశలో ఉన్న ప్రాజెక్టులు గురించి ఇలా చెప్పుకొచ్చారు.

తాటిపూడి:పర్యాటకంగా ప్రకృతి సిద్ధమైన వాతావరణం తాటిపూడి జలాశయం సొంతం. దీనిని పర్యాటక కేంద్రంగా అందుబాటులోకి తీసుకు వస్తే జిల్లా అభివృద్ధిలో కీలకంగా మారనుంది. అలాగే స్థానికంగా కొంతమంది యువతకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. రిజర్వాయర్ సమీపంలో సుమారు 10 ఎకరాల స్థలం ఉంది. పర్యాటకుల విడిది కేంద్రాలుగా ఇక్కడ 12 కాటేజీలు నిర్మించాలనే ప్రతిపాదన ఉంది. అలాగే కొండలకు అనుకొని రోప్వే కూడా ఏర్పాటు చేయాలని ఉంది. బోటు షికారును మరింత పటిష్టం చేసి.. చిల్డ్రన్ పార్కు, రెస్టారెంటు, ఓపెన్ ఆడిటోరియం, పక్షుల మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేశాం. ఇందుకు రూ.23కోట్లు వరకు ఖర్చు అవుతుంది. ప్రభుత్వమే నేరుగాని, లేకుంటే ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతోగాని చేపట్టవచ్చు.

చింతపల్లి బీచ్ : దీనిని ఆహ్లాదకరమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలనే ప్రతిపాదన ఉంది. తీర ప్రాంత అభివృద్ధిలో భాగంగా దానికి ప్రాధాన్యత ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తులు చేస్తుంది. జాతీయ రహదారికి అనుకొని ఉండటం, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, గోవిందపురం, గంట్లాం ఆలయాలు చింతపల్లి బీచ్ అభివృద్ధిలో కీలకం కానున్నాయి. లైటు హౌస్ కూడా ఉంది. గతంలో ఇక్కడ 3 కాటేజీలు ఉండేవి. అయితే అవి శిధిలావస్థకు చేరుకున్నాయి. రూ.6కోట్లుతో 10 రిసార్ట్స్, ఒక రెస్టారెంటు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన తయారు చేశాం. గతంలో ఇక్కడ ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతో కాటేజీలు నడిచేవి. వాళ్ళు ముందుకు వస్తే వారికే ఇవ్వడం. లేకుంటే ఇతరులకు టెండర్లు ద్వారా అప్పగించడం జరుగుతుంది.

రామతీర్థం: రాష్ట్రంలో అత్యంత ప్రజాధరణ కలిగిన ఆలయాల్లో రామతీర్థం ఒకటి. కేవలం ఆలయం ఒక్కటే ఇక్కడి ప్రత్యేకత కాదు..ఇంకా చాలా చాలా చారిత్రక అంశాలతో ముడిపడి ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధి భావి తరాలకు చాలా కీలకం కానుంది. బౌద్ధ, జైన్ మతాలకు సంబంధించిన స్థూపాలు, అవశేషాలు ఈ ప్రాంతంలో కనిపిస్తున్నాయి. కొండ మీదకు ఒక రోప్వే ఏర్పాటు చేయడం, కొండ వెనుక నుంచి రోడ్డు నిర్మించనున్నం. కొండ మీద ఉన్న కొలను చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయనున్నాం. కొండ కిందనున్న పుష్కరిణి అభివృద్ధి. కొండ పైనుంచి వచ్చే వర్షం నీరు నేరుగా పుష్కరిణిలోకి చేరేలా ఏర్పాట్లు చేయనున్నాం. ఆర్వో వాటర్ ప్లాంటు కూడా ప్రతిపాదనలో ఉంది. ఇవన్నీ చేసేందుకు రూ.10కోట్లు వరకు అవసరం కానున్నాయి.

రామనారాయణం : ఈ ఆలయం పూర్తిగా ప్రైవేటు వ్యక్తులది. అయితే దాని పక్కనే గోపాలరాజు కోనేరు ఉంది. ఇది పూర్తిగా ప్రభుత్వానిదే. సుమారు 8.5 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. రామనారాయణం చూడటానికి వచ్చే వాళ్లకు రాత్రి మీదే అనుమతి ఉంటుంది. ఒకవేళ ఉదయం వచ్చినా వేచి ఉండాల్సిందే. అలాంటి వారికి ఇబ్బంది లేకుండా ఈ కోనేరును అభివృద్ధి చేసి బోటింగ్, చిల్డ్రన్ పార్కు, మినీ రెస్టారెంటు హాటు బెలూన్ షో వంటివి ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన తయారు చేశాం. ఇందుకు రూ.6కోట్లు వరకు ఖర్చు కానుంది.

భక్తి శ్రద్ధలతో సామూహిక లక్ష్మిగణపతి హోమం

విశాలాంధ్ర-చోడవరం : రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో ఫాల్గుణ బహుళ చవితి సందర్భంగా మంగళవారం భక్తులు, మహిళలు, పుర ప్రముఖులు విద్యార్థులు చే సామూహికంగా లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. ఫాల్గుణ మాసం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సందర్భంగా సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులచే మహా గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, అనంతరం సామూహిక లక్ష్మి గణపతి హెూమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ వేద పండితులు ధవళ ప్రసాద్, స్వయంభు శివాలయం ప్రధాన అర్చకులు కొడమంచలి వెంకట్రావు, కొడమంచలి షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్), సంగీస విగ్నేష్, మహేష్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పసుమర్తి సాంభశివరావు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 31లోగా రేషన్‌కార్డు లబ్దిదారులు ఈకెవైసి చేసుకోవాలి

విశాలాంధ్ర-సబ్బవరం : మండలం లోని రేషన్ కార్డు లబ్దిదారులు అందరు ఈ నెల 31లోగా ఈ కె వై సి చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ బి. చిన్నికృష్ణ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు.రేషన్ కార్డులో కుటుంబ సభ్యులు అందరు 5 సంవత్సరములు పైబడి మరియు 60 సంవత్సరముల లోపు వయస్సు గల వారు ఈనెల 31వ తేదీ లోపు తప్పనిసరిగా గ్రామ సమీపంలో గల చౌకధరల దుకాణం డీలర్ వద్దకు వెళ్లి ఆధార్ ఈ కె వై సి చెయ్యించుకోవలసినదిగా కోరారు. ఈ కె వై సి పెండింగ్ జాబితా ఆయా గ్రామ చౌక ధరల దుకాణం డీలర్ వద్ద అందుబాటులో ఉంటుందని,ఈ కె వై సి నిర్ణీత సమయంలో పూర్తి చేసుకున్న యెడల సదరు కార్డుదారులకు నిత్యవసరసరుకులుపంపిణి చేయబడుతుందన్నారు.ఈ కె వై సి పూర్తి చేసుకోలేని కార్డుదారులకు ఏప్రిల్ ఒకటో తేది నుండి నిత్యవసర సరుకులు నిలిపివేయడం జరుగుతుందన్నారు.కావున ఈ అవకాశాన్ని పెండింగ్ ఈ కె వై సి ఉన్న కార్డు లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరారు.

మిషన్ వాత్సల్యను విజయవంతం చేయండి : నగర పాలక కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : ప్రభుత్వం నిర్దేశించిన మిషన్ వాత్సల్య కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని ఉమెన్ ప్రొటెక్షన్ కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ వాత్సల్య కార్యక్రమం ద్వారా విరివిగా ప్రతి డివిజన్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా బాల కార్మిక నిర్మూలన, బాల్యవివాహాలు, లైంగిక వేధింపులపై అవగాహన వంటి ప్రభుత్వ నిర్దేశిత విషయాలపై సమగ్రంగా చైతన్యం కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను తరుచు పరిశీలించాలన్నారు. అనంతరం అడ్మిన్ కార్యదర్శులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో టిపిఆర్‌ఓ సింహాచలం, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

పరిపాలనా అధికారులను డిప్యూటీ ఎంపిడివోలుగా గుర్తించాలి

జిల్లా పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం : ఇటీవల పంచాయతీ రాజ్‌శాఖలో పోస్టులను రీఆర్గనైజేషన్ చేస్తూ ఇవోపిఆర్‌డిలను డిప్యూటీ ఎంపిడివోలుగా మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం స్వాగతించింది. ఈమేరకు మంగళవారం స్థానిక మినిస్టీరియల్ భవనంలో సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మండలపరిషత్‌లో వున్న పరిపాలన అధికారులును కూడా డిప్యూటీ ఎంపిడివోలుగా మార్పు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని విజయనగరం జిల్లా పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ అధ్యక్షులు సిహెచ్.మురళి కార్యదర్శి రాంబాబు, జిల్లా కోశాధికారి పి.ఎమ్.రవి కుమార్ , ఎపిఎన్‌జివో జిల్లా కార్యదర్శి ఎ సురేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ కుమార్, రాజ్ కుమార్,వర్మ తదితరులు డిమాండ్ చేసారు. అనంతరం జిల్లా పరిషత్తు, మండల ప్రజా పరిషత్తు పరిపాలన అధికారులు జిల్లా పరిషత్తు కార్యాలయంలో జిల్లా పరిషత్తు ముఖ్య కార్య నిర్వాహణ అధికారి బి.వి సత్య నారాయణకి వినతి పత్రం ఇచ్చి పంచాయతీ రాజ్ డైరెక్టర్‌కి పంపవలసినదిగా కోరారు.